29.4.1994 శుక్రవారం, 12 పేజీలు, సంపుటి: 65, సంచిక: 17, విడిప్రతి: రు. 2.00 లు

# జమీన్‌రైతు

నిర్మల పక్కాపొడి
నెల్లూరు 524 002.
చేతితో తాకని శుభ్రత - చవులూరించే రుచి, స్వచ్ఛత!
చేతితో తాకకుండా, పూర్తిగా యంత్రాల సహాయంతో అధునాతన తీరులో తయారౌతున్న నిర్మల పక్కాపొడి
పదిహేను పైసల పొట్లాలను రుచి చూడండి!

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి,

## వైఎస్‌తో చెలిమికి కారణమేమి?

రాష్ట్ర కాంగ్రెస్ రాజకీయాలలో ఈ వారంలో వున్నట్లుండి తటస్థించిన పరిణామాలు పరిశీలకులకు - దిగ్భ్రమ కొల్పుతున్నాయి. ఉత్తర దక్షిణ ధృవాలుగా, తూర్పు పడమరలుగా వుండిన ముఖ్యమంత్రి విజయభాస్కరరెడ్డి, డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డిలు కలుసుకోవడం, రహస్య సంభాషణలాడడం, ఒకే వేదికపై ఆశీనులు కావడం రాజకీయంగా విశేష పరిణామమే. ఇద్దరి మధ్య ఏడాది నుంచి ఉప్పులో నిప్పుగా వుంది. వైఎస్ పలుమార్లు ముఖ్యమంత్రిని విమర్శించాడు. దీనికి ప్రతిగా ఆయన వైఎస్ మైనింగ్ లీజు రద్దుచేసి చావు దెబ్బ కొట్టాడు. పార్టీ నుంచి తొలగించాలని లేదా సస్పెండ్ చేయాలని ఢిల్లీలో వత్తిడి తెచ్చాడు. కడప, అనంతపురంలలో మైసూరా రెడ్డి, దివాకర రెడ్డిలను ఉసిగొల్పి వైఎస్ అనుచరులను తరిమి తరిమి కొడతున్నారు. ఈ పరిస్థితులలో ఈ ఇద్దరు నాయకులు కలవడం ఆశ్చర్యకరమే.

ఈ చెలిమి కారణమేమి? కర్నూలు ఉప ఎన్నిక వణుకా? కావచ్చు. ఆ ఉప ఎన్నిక విజయభాస్కర రెడ్డి రాజకీయ ప్రతిష్ఠకు పణంగా మారింది. స్వయంగా తన కుమారుడిని రంగంలోకి దింపి వుండడంతో గెలుపు అనివార్యంగా వచ్చి తీరాలి. అయితే పరిస్థితి అంత సులభంగా లేదు. తెలుగుదేశం అభ్యర్థి సుబ్బారెడ్డి పలుకుబడి, అనుచర వర్గం, ధనబలం కల్గినవాడు. ఇంకొక ప్రక్క కెఇ కృష్ణమూర్తి ముఖ్యమంత్రి కుమారుడి ఓటమికి శపథం పట్టి వున్నాడు. ఇంతకు ముందుకు మల్లే రిగ్గింగ్‌లు, బూతుల దురాక్రమణలకు ఆస్కారం లేదు. శేషన్ భూతం బెత్తం పట్టుకుని బూతుల దగ్గర నిలబడుతుంది. ఈ పరిస్థితులలో వైఎస్‌తో స్నేహం ముఖ్యమంత్రికి తప్పని సరి. కెఇని ఆయనైతేనే కంట్రోల్ చేయగలడు. అందువల్లే ముఖ్యమంత్రి ఒక మెట్టు దిగి వచ్చినట్లున్నారు.

ఇదేకాక వెంగళరావు విమర్శనాస్త్రాల ధాటికి తట్టుకోవడానికి ముఖ్యమంత్రికి తోడెవరూ మిగిలిలేరు. వెంగళరావు నేటికి సీలు వూడిపోయింది. ఆయన రిటైర్డ్ పొలిటీషియన్ అయినా, ఖమ్మం దాటి అనుచర వర్గం లేకపోయినా, ఢిల్లీలో పివికి పొత్తుగిట్టక పోయినా ఆయన మాటల ప్రభావం ప్రజలపై తప్పకుండా వుండి తీరుతుంది. ఆయన దూకుడు ప్రతిఘటించాలంటె తాను వంటరిగా కాకూడదనే ఉద్దేశ్యంతో విజయభాస్కరరెడ్డి ఇటు జనార్ధనరెడ్డితోను, అటు వైఎస్ రాజశేఖరరెడ్డితోను సంధానాలు చేస్తున్నారు. ఈ మార్పు పార్టీకి వుపకరించేది. ఎన్నికల సమయంలో నేతలు తలా ఒక దారిలో వుండడం ఎవరికీ క్షేమ కరం కాదు. అందరూ కలసి పోరాడితేనే విజయం. విజయభాస్కరరెడ్డిలో వచ్చిన మార్పు నిజమైనది కావాలని, కర్నూలు ఎన్నికల డ్రామాగా ఇది ముగిసిపోకూడదని కార్యకర్తలు కోరుకుంటున్నారు.





## పెంచలయ్యకు పిసిసి?

రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కొత్త అధ్యక్షుడుగా మన జిల్లా మంత్రి శ్రీ పసల పెంచలయ్యను నియమించే అవకాశం వున్నట్లు తెలుస్తోంది. పిసిసి పునర్వ్యవస్థీకరణకు హైదరాబాదుకు వచ్చివున్న పరిశీలకులు ఇంకా తిరిగి వెళ్లక ముందే ఢిల్లీ నేతలు తమంతట తాముగా ఈ ప్రతిపాదనను అధ్యయనం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో మర్రి తులసీదాస్ వంటి వారిని పిసిసిలో కొనసాగిస్తె పార్టీ పరిస్థితి అయోమయంలో పడిపోతుందని అందరి భయం. బిఎస్‌పి వంటి పార్టీలు వెనుక బడిన తరగతులను రెచ్చగొడుతున్న తీరు, కాపుల్లో ప్రబలి వున్న అసంతృప్తి వంటి వాటిని పరిగణనకు తీసుకుని ఒక కాపు నాయకుడికి పిసిసి అప్పగించాలని మొదట భావించారు. కాని బిఎస్‌పి హరిజనులలో సృష్టిస్తున్న ప్రమాదం కాపుల కంటె తీవ్రమైనదని, సాంప్రదాయంగా కాంగ్రెస్‌కు కంచుకోటగా వుంటూవస్తున్న హరిజన ఓట్లు చీలిపోకుండా చూడాలంటే వారిలో విశ్వాసం కల్గించాలని ఢిల్లీ పెద్దలు తలపోస్తున్నారు. ఆ పరిశీలనలో వచ్చిందే పెంచలయ్య పేరు.

పెంచలయ్య విద్యాధికుడు. నోరున్నవాడు. మంత్రిగా సమర్థుడని పేరు తెచ్చుకున్నారు. జనార్ధనరెడ్డి అనుచరుడనే భయంతో ఇళ్ల నిర్మాణం వంటి పనికి మాలిన పోర్టు ఫోలియో

కొరవ 7 పేజీలో



ప్రపంచ స్థాయిలో నాణ్యతగల
ప్రియా సిమెంట్ వారి
బంగారు కానుక!
ప్రియా గోల్డ్
OPC 53 గ్రేడ్


మామూలు సిమెంట్ కంటే శక్తివంతమయిన
మోగా సిమెంట్
Priyadarshini Cement Ltd
సిమెంట్ రంగంలో రారాజు
S.V.S. COMPLEX, NEAR MADRAS BUS STAND, ACHARI STREET, NELLORE - 3.

# ఎన్నికల నాటికి ఎవరిది పెత్తనం?

అంతకాలం ప్రత్యక్షంగా అచేతనంగా ఉండిపోయిన జిల్లా కాంగ్రెస్, జిల్లా తెలుగు దేశం రెండింటిలోనూ ఎన్నికలు జరగనున్నందువల్ల కలకలం కన్పిస్తున్నది. ఎన్నికల సమయానికి ఎవరి అల్లు వారు పక్కపెట్టుకోకుంటే ప్రమాదం కదా! తెలుగు దేశానికి సంబంధించి ఎన్నికల కమిటీ నియామకం జరిగింది కాని, ఆ కమిటీ ఏర్పడిన తర్వాత కంటే, ఏర్పడక ముందే పార్టీ హుషారుగా వుండిందనడం నిజం. కమిటీలో దేగా, ఎన్సి వంటి సీనియర్లను ప్రక్కన పెట్టడంతో వారు అలిగి కూర్చున్నారు. అంతకుముందు అందర్నీ కలుపుకపోయి, అందరి సహకారం అందుకుంటూ, పోరాట ఉద్యమాలు, పాద యాత్రల పేరిట సందడి చేస్తుండిన సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి- తనను కమిటీ నేతగా పెట్టడం, కమిటీ నేతలు టిక్కెట్లడగ కూడదని ఎన్టీఆర్ ఆంక్ష విధించడం, పెద్దలందరూ తనను అంటరాని వాడ్నిగా చూడడంతో నీరసపడి పోయారు. ఈ మధ్య ఎక్కడా పేరె విన్పడడం లేదు. అయితే ఎల్లకాలం ఇంటి పట్టున వుండడం రాజకీయవాది లక్షణం కాదు కదా! అంత సులభంగా అల్లు వదలి రాని దేగా నారసింహారెడ్డి గారు కూడా ఎన్నికల పుణ్యమా అని జిల్లా అంతా యాత్రలు సంకల్పించారు. పాద యాత్రలు ఓపిక ఆయనకు లేదు; పలకరింపు యాత్ర మాత్రమేనని ప్రకటించారు. కమిటీలో లేకపోయినా జిల్లా అంతా పరిచయాలు, పెద్దరికం కలిగినవారు కదా! ఆ యాత్రలు ఎన్టీఆర్ పట్ల అసమ్మతి అని ఒక

> జిల్లా కాంగ్రెస్,
> తెలుగుదేశం
> పార్టీలు
> రెండింటిలోనూ
> ఆధిపత్య
> పోరాటం
> ప్రారంభమైంది;
> ఎవరు నెగ్గుతారో
> వేచి చూడాలి!

పుకారు పుట్టింది. దేగా నారసింహారెడ్డి తల్పానికి, అసమ్మతికి ముక్కుదురు. "నాకటువంటి ఉద్దేశాలు లేవు, అన్నగారు చెప్తేనే తిరగబోతున్నానని" వివరణ ఇచ్చుకోవలసి వచ్చింది.

దేగా పరిస్థితి జాలిపడాల్సినట్లుంది. పోటీచేయడానికి నియోజక వర్గం లేదు. రాపూరు స్వంత నియోజక వర్గమైనా, దానికి పెరటివెట్టు సోమిరెడ్డి ఆక్రమిస్తుంది. సర్వేపల్లి పై మోజు వుంది కాని. చంద్రమోహన్ రెడ్డి కొరకు అర్థం పడుతున్నాడు. ఆత్మకూరు తీసుకోమని కొందరు సిఫార్సు చేస్తున్నారట. అది మరీ కొత్త ప్రదేశం. కావలిపై కూడా కన్ను వున్నట్లుంది కాని, హైదరాబాదులో వుంటున్న ఒక కొత్తముఖం ఆ సీటును రిజర్వు చేసుకుని వుందట. శ్రీశ్రీ చెప్పినట్లు ఇటు చూసి, అటుచూసి ఎటు పోవాలో తెలియని గందరగోళంలో పడిపోయి వున్నాడు.

ఎన్సి గారిది మరీ చిక్కు సమస్య. శీనయ్య ఆయన్ను బ్రతికి సాధిస్తున్నాడు. చచ్చి సాధిస్తున్నాడు. కోవూరులో శీనయ్య కుమారుడి అభ్యర్థిత్వం మారదు. ఒకే ఇంట్లో రెండు సీట్లు ససేమిరా అంటున్నాడు ఎన్టీఆర్. ఇచ్చినా వెంకటగిరి ఇస్తాడు. జనార్ధనరెడ్డికి ఇప్పుడున్న పట్టును గమనిస్తే అక్కడ నెగ్గుక రావడం అసాధ్యం. ఇంకెక్కడా మాట్లాడడానికి లేదు. జిల్లా పెత్తనమూ దొరకలేదు. మేనల్లుడే అయినా చంద్రమోహన్‌రెడ్డి వంటి కుర్రవాడి అదుపులో పని చేయడానికి ముసలి సింహం ఒప్పుకుంటుందా? వైఎస్ ఆర్‌కు రాపూరుపై కన్ను వుంది. ఆయనా జిల్లా నాయకత్వం కోరే వాడే. మాజీ జిల్లా అధ్యక్షుడు కదా! తన కంటే జూనియర్‌తో కలిసి పనిచేయడం గిట్టక. లేక పాత వ్యాపార, స్నేహ సంబంధాల వల్లనో దేగా ఇంటి పట్టునే కాలం గడుపుతున్నాడు. ఉదయగిరి విజయరామిరెడ్డి స్వతంత్ర శక్తి. అతనికి ఉదయగిరి దాటే ఆసక్తి లేదు. ఇతరులకు ఉదయగిరిలో ప్రవేశం లేదు; ఇప్పుడు కూడా.





అయినా జిల్లా కమిటీ కన్వీనర్‌తో దూరంగా వున్నాడు. రమేష్‌రెడ్డి స్వేచ్ఛా విహారి. ఎవరితోనూ వుండవలసిన అవసరం లేదు.

ఈ పరిస్థితులలో రానున్న ఎన్నికలలో జిల్లా పెత్తనం ఎవరిది? ఎవరికివారే యమునాతీరేగా వ్యవహరిస్తే ఎన్నికల్లో నెగ్గుక రాగలరా? దేగాకు, చంద్ర మోహన్‌రెడ్డికి ఆఖరి నిముషంలోనైనా సయోధ్య కుదిరిస్తే తప్ప తెలుగు దేశం ఒక పార్టీగా ఎన్నికలలో దిగొనే పరిస్థితి లేదు.

కాంగ్రెసది ఏకోన్ముఖవైఖరి. జనార్ధనరెడ్డిని కాదని ప్రక్క దారులు తొక్కే ధైర్యం ఇప్పటి వరకు ఎవరిలోనూ కన్పించడంలేదు. డిసిసి అధ్యక్షుడు కేవలం ఉత్సవ మూర్తి. ఆయన మాట విన్పించుకునే వారు లేరు; చెప్పాలని ఆయనకూ లేదు. మాల విరాళ్ జనార్ధనరెడ్డి ఒక్కడే విజయభాస్కరరెడ్డి కాని, ఢిల్లీ పెద్దలు కాని జిల్లా వ్యవహారాలలో జనార్ధనరెడ్డిని అతిక్రమించే సాహసం చేయగలరను కోలేము. 1978 నుంచి జిల్లాలో ఏ ఎన్నిక వచ్చినా

కొరవ 7 పేజీలో


## ఉత్తరక్రియలు



మా అభివృద్ధికి కారకుడు, మనసున్న మంచి మనిషి,

### పాలిచెర్ల కోదండరామ రెడ్డి గారు

22.4.94 తేది శుక్రవారం ఉదయం పరమపదించారు. వారి ఆత్మకు చిరశాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

వారి పెద్ద కర్మ

30.4.94 తేది శనివారం దామరమడుగు గ్రామంలో మా స్వగృహమున జరుగును.

బంధుమిత్రులు తెలియగోరుతాము.

పాలిచెర్ల ప్రమీలమ్మ - భార్య

కుమారులు: పాలిచెర్ల సురేష్‌కుమార్‌రెడ్డి
పాలిచెర్ల ఫణిప్రసన్న కుమార్‌రెడ్డి

కోడళ్లు: అనితమ్మ, కౌసల్యమ్మ

మరియు మనుమలు, మనుమరాండ్రు

# రొయ్యల పై ద్వేషం పెంచవద్దు!

పులికాట్ రొయ్యల పెంపకం తాత్కాలికంగా నిల్పివేస్తూ హైకోర్టు స్టే మంజూరు చేసింది. పులికాట్ జాలర్ల సంఘం సభ్యులు ఈ విషయమై కేసు దాఖలు చేసి స్టే సాధించారు. పులికాట్ చివ వేనాడులో ఇటీవలే ఒక రిద్దరు ఈ పెంపకం కోసం చెరువులు త్రవ్వారు. వీరికి నీటి ఆధారం పులికాట్ సరస్సు. దీనిలో నుంచే తీసుకోవాలి; తిరిగి దానిలోకే వదలాలి. దీనివల్ల ఏర్పడే కాలుష్యం వల్ల సరస్సులోని జలచరాలకు ప్రమాదం ఏర్పడి తమకు జీవనోపాధి పోతుందని జాలర్ల సంఘం అభిప్రాయం. చెరువుల నిర్మాణం పని నిలపమని కలెక్టర్‌ను ఆదేశించింది హైకోర్టు.

పులికాట్ సరస్సేకాదు-ఒరిస్సాలోని చిల్కా లేక్‌లోనూ అటువంటి సమస్య ఉత్పన్నమైంది. అక్కడి ప్రభుత్వమే టాటా కంపెనీతో కలసి రొయ్యల పెంపకం ప్రారంభిస్తే జాలర్లు ప్రతిఘటించారు. ఇక్కడి జాలర్లు అదే కోవలో నడుస్తున్నారు. పులికాట్ సరస్సు వరకు రొయ్యల పెంపకం అభ్యంతర పెట్టడంలో ఆలోచించ వలసింది వుంది. అక్కడి పక్షుల రక్షిత కేంద్రం నియమాలకు రొయ్యల చెరువులకు వాడే జనరేటర్లు ఆయిల్ ఇంజన్లు, ఏరియేటర్లు, కరెంట్ తీగలు వంటివి విరుద్ధం. ఈ శబ్దాలకు పక్షులు బెదిరిపోయే అవకాశం వుంది. పక్షులకు సరస్సులోని రొయ్యలకు, చెరువుల్లోని రొయ్యలకు తేడా తెలియదు. ఆహారం కోసం తమ చెరువులోకి వాలే ఏ పక్షిని రైతు సహించరు. అందువల్ల వాటి ఉనికికి ప్రమాదం ఏర్పడే అవకాశం వుంది. కేసు హైకోర్టుకు వెళ్ళింది. కాబట్టి, వారు పరిష్కరిస్తారు. కాని ఇతర చోట్లలో కూడా ఇదే ప్రకారం, ఏదో ఒక కారణంతో రొయ్యల పెంపకానికి అటంకాలు కల్పిస్తున్నారు. దీనివల్ల లాభపడేది రైతులు కంపెనీలు మాత్రమే కాదు. స్థానికులూ పలురకాలుగా ప్రయోజనం పొందుతారు. దేశానికి అందరికంటే ఎక్కువ లాభం. ఆ వాస్తవం వారికి అర్థం కాకుండా కొందరు పనిగట్టుకుని మొత్తం పరిశ్రమపైన ద్వేషం పెంచుతున్నారు. అది పొరపాటు. అటువంటి ధోరణులను తక్షణం నివారించడం, అటువంటి వారికి చెవి ఇవ్వకుండడం అధికారుల కర్తవ్యం.

## ఇస్కపాళెం హరిజనులకు ఉచితంగా భూములు

ఇస్కపాళెం హరిజనులకు త్వరలో ఉచితంగా భూములు పంపిణీ చేయనున్నట్లు ప్రభుత్వ విప్, సర్వేపల్లి శాసనసభ్యుడు సివి శేషారెడ్డి చెప్పారు. దీనికోసం 200 ఎకరాల దేవాదాయ భూములను కూడా ప్రభుత్వం కొనుగోలు చేసిందట. ఇస్కపాళెం హరిజన వాడలో 24 తేది జరిగిన మంచి నీటి బోర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగిస్తూ గ్రామస్థులకు ఈ హామి ఇచ్చారు విపి. స్మ్యాటిల్లిలోని కెపార్ట్ స్వచ్ఛంద సంస్థ విదేశి ఆర్థిక సహాయంతో మన దేశంలోని గ్రామాల్లోని పేదవర్గాల వారికి త్రాగు నీటి వసతి కల్పించడాన్ని శేషారెడ్డి ప్రశంసించారు. సంస్థ ఇస్కపాళెంతో పాటు అనికేపల్లి, కంటేపల్లి, పాలిచెర్లపాడు, ఇడిమేపల్లి గ్రామాల్లో కూడా బోర్లు ఏర్పాటు చేస్తుంది. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఏఆర్ శేషయ్య, ఎమ్మార్వో జి. శ్రీనివాసులు రెడ్డి కూడా పాల్గొన్నారు.

## జాషువా చిత్ర పటం ఆవిష్కరణ

ప్రముఖ కవి గుర్రం జాషువా చిత్ర పటాన్ని కావలి నవవికాస్‌లో

## జిల్లావార్తలు

డాక్టర్ బెజవాడ గోపాల్ రెడ్డి 24 తేది ఆవిష్కరించారు. జాషువా ఆధునిక తెలుగు కవితకు చేసిన కృషిని వివరిస్తూ తన రచనల ద్వారా సమాజంలో మార్పు కోసం హరిజనోద్ధరణ కోసం కృషి చేసినట్లు చెప్పారాయన. కవి ఎస్‌వి భుజంగ రాయశర్మ ఫిరదౌసి, గబ్బిలం కావ్య విశేషాలు వివరించారు. జాషువా సమకాలీకులైన కాటూరి, దేవులపల్లి ప్రేమ పద్యాలు వ్రాస్తుంటే జాషువా సామాజిక కృషితో రచనలు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో దీపాల రాధాకృష్ణమూర్తి, ఎస్.వి. రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరు డ్రైలర్స్ అసోసియేషన్

అల్లూరు మండలం డ్రైలర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం 24 తేది నాకలపాటి వారి కళ్యాణ మండపంలో జరిగింది. జిల్లా డ్రైలర్స్ యూనియన్ అధ్యక్షులు శీనయ్య, ప్రచార కార్యదర్శి పెరుమాళ్లు, ఎం. బాబు, పి. వెంకటేశ్వర్లు, పరిశీలకులుగా విచ్చేసి ఎన్నికలు నిర్వహించారు. వీటిలో అధ్యక్షునిగా షేక్ మస్తాన్, ఉపాధ్యక్షునిగా షేక్ మహబూబ్ భాషా, కార్యదర్శిగా చల్లా శ్రీనివాసులు, సహాయ కార్యదర్శిగా షేక్ నాయబా, కోశాధికారిగా షేక్ రంజాన్ ఎన్నికయ్యారు. కన్వీనర్‌గా షేక్ బాబును నియమించారు. మేడే వుత్సవంలో భారీ సంఖ్యలో సభ్యులు హాజరవ్వాలని తీర్మానించారు.



సింహపురి మైనారిటీస్ వెల్ఫేర్ అసోసియేషన్ కోటమిట్టలో ఏర్పాటు చేసిన పదుగుల కార్యక్రమంలో పిల్లలకు వస్త్రువులు అందజేస్తున్న పివి ప్రసన్నరెడ్డి

కొరవ 7 పేజీలో

# ఉత్తరక్రియలు

మా అభివృద్ధికి బంగారు బాట వేసిన

## నువ్వుల వెంకటరత్నం నాయుడు గారు, M.L.A.,



19.4.94 తేది మంగళ వారం రాత్రి స్వర్గస్తులైనారు.
వారి ఆత్మకు చిరశాంతిని కలుగజేయమని
భగవంతుని ప్రార్థిస్తున్నాము.

## ఉత్తరక్రియలు

5.5.94 తేది గురువారం రాపూరు తాలూకా వండ్లూరు గ్రామంలో
మా స్వగృహము నందు జరుగును. బంధుమిత్రులు తెలియగోరుతాము.

నువ్వుల సరోజనమ్మ - భార్య
ఎస్.వి.ఎస్. ప్రసాద్ - కుమారుడు
మరియు కుటుంబ సభ్యులు

## జనవాణి

(3 పేజీ తరువాయి)

ఫంటుంది. ఇప్పటికీ వేసవి కాలంలో నీళ్లకై అల్లాడే గ్రామాలు మన జిల్లాలో కోకొల్లలు. దారి తెలియని గ్రామాలు, కనీస వైద్య సౌకర్యం అందని గ్రామాలు, లైటు వెలగని గ్రామాలు ఎన్నో వున్నాయి. మరి విడుదలవుతున్న నిధులతో గ్రామాల పరిస్థితి మారిపోవాలి కదా? ఆ విధంగా ఎందుకు జరగడం లేదు. రాజీవ్ గాంధీ చెప్పినట్లు రూపాయికి 6 పైసల నిధులు కూడా గ్రామీణులకు అందడం లేదన్నది కఠిన సత్యం.

ఆత్మకూరు -వి. శేషసాయి

పరిస్థితి ఎట్లున్నదో వేరేగా చెప్పక్కర్లేదు. ఈ విషయం ప్రజలు పోస్టల్ అధికారుల దృష్టికి తెస్తే తాళాల స్టాకు లేవన్న సమాధానాన్ని స్టాంపులు లేవన్న రీతిగా చెబుతున్నారు. ప్రజల కోసం అత్యంత విశ్వసనీయంగా పనిచేయ వలసిన పోస్టల్ శాఖ స్థితి గతులు ఉన్నతాధికారులు అసలు పట్టించు కోక పోవడం వల్లే ఈ అధ్వాన్నపు పరిస్థితి దాపురించింది.

నెల్లూరు -బి. పట్టాభిరామయ్య

### సంస్కరణలు ఎవరికి మేలు చేసాయి!

ఆర్థిక మంత్రి మన్‌మోహన్ సింగ్ ప్రవేశ పెట్టిన సంస్కరణలు ఎవరికి మేలు చేశాయన్న విషయాన్ని ఒకసారి పరిశీలించు కోవాల్సి వుంది. సంస్కరణలు మొదలై చాలా కాలమవుతున్నా సామాన్య మానవుడికి అవసరమైన వస్తువుల ధరలు ఏ మాత్రం తగ్గలేదు. పెట్రోలు, వంట గ్యాస్, కిరోసిన్‌తో సహా అన్ని వస్తువుల ధరలు అందనంత ఎత్తుకు ఎదుగుతున్నాయి. మన్‌మోహన్ చర్యల వల్ల అభివృద్ధి చెందిన వారెవరైనా వున్నారంటే వ్యాపార వర్గాల వారు, పారిశ్రామిక వేత్తలు. సామాన్యునికి మేలు చేయని ఈ సంస్కరణలు ఎందుకు? ఎవరి కోసం!

గూడూరు -పి. ప్రసూన

### రైతు జన బాంధవుడు వెంకట రత్నం నాయుడు

గత మూడు దశాబ్దాలుగా రాపూరు తాలూకా రైతాంగానికి నిర్విరామ కృషి చేసిన రైతు జన బాంధవుడు ఎమ్మెల్యే సుబ్బిరెడ్డి వెంకట రత్నం నాయుడు గారు. తెలుగు గంగ కండలేరు ప్రాజెక్టు నుంచి మెట్ట రాసులకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం. పాలక పక్ష ఎమ్మెల్యేగా వున్నా పలు పోరాటాల్లో రైతులతో పాటు పాల్గొన్న రీతలి ఆయన. లోక్ అదాలత్ ఏర్పాటు చేయడంలో నాయుడు ఎంతో శ్రమ పడ్డారు. నీతి, నిజాయితీ విషయంలో నాయుడు గారికి ఎవరూ సాటి రారు. అతి సామాన్య కుటుంబం నుంచి వచ్చి, ప్రజలకు నిరంతరం అందుబాటులో వుండే ఎమ్మెల్యేను బహుశా ఇక చూడలేము.

నెల్లూరు - ఆచార్య పిసి రెడ్డి

### క్రికెట్‌లో కానరాని ప్రతిభ

ఆస్ట్రేలేషియా క్రికెట్ కప్ ఫైనల్లో ఓడి దేశాన్ని నవ్వుల పాలు చేశారు మన క్రికెట్ జట్టు సభ్యులు. సాధ్యమైన స్కోరును కూడా సాధించలేక తొలి వికెట్లను చేజేతులారా జారవిడుచుకొని పరాజయానికి రెడ్ కార్పెట్టు పరిచారు మనవాళ్లు. శ్రీలంక, ఇంగ్లాండు జట్లపై స్వదేశంలో ఆడి ఓడించినందుకు సంబర పడి ఆ వాపును చూచి బలుపు అనుకొన్న మనకు సరియైన గుణ పాఠమే యిది. గొప్ప బ్యాట్‌మెన్లుగా విర్రవీగే సచిన్, అజహర్, జడేజాలు వరుసగా పెవిలియన్‌కు క్యూ కట్టి దేశ ప్రతిష్టను మంట గలిపారు. ఆడినా, ఆడకపోయినా ఏదో ఒక నెపంతో జట్టులో దీర్ఘ కాలం కొనసాగగల్గే రాజకీయాలు వీడనంత వరకు మన జట్టు అండర్ డాగ్స్ జట్టే. ఓడి వచ్చిన జట్టుకు పాకిస్తాన్‌లో లభించే గౌరవాలు వంటివి చేస్తే గాని మన దేశ జట్టు సభ్యులు మారరు.

మొగల్లూరు -కె. శ్రీనివాసులు

### తాళాలు లేని తపాలా పెట్టెలు

ఇటీవల టౌన్‌లో తాళాలు లేని తపాలా పెట్టెలు ఎక్కడ చూసినా కనిపిస్తున్నాయి. ఉత్తరాలను, తాళాలున్న పెట్టెలు ఎక్కడ వున్నాయోచూసి కనిపెట్టి వేయడం కష్టంగా వుంది. బాలాజీనగర్ లోని పోస్టాఫీసు ముందు వున్న తపాలా పెట్టెకు తాళాలు లేవంటె

### కాన్షీరాం

(4 పేజీ తరువాయి)

బ్రాహ్మణ వాద సమాజంలో బాధపడిన వారి విముక్తి కోసమే బహుజన సమాజ్ పార్టీ ఏర్పడింది. ఒకప్పుడు అంబేద్కర్ ఆలోచనల పుర్యమానికి పూనిన పోరిన నెల్లూరు బహుజనులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు నివ్వడం బాధగా వుందన్నారు. సామాజిక పరివర్తన కోసం అంబేద్కర్ ఎంతో కృషి చేశారు. బ్రాహ్మణులు మాత్రం దేశంలోని బహుజనులను 6 వేల కులాలుగా చీల్చారు. ఈ వాస్తవాన్ని గ్రహించి బహుజనులంతా ఏకమై అధికారాన్ని హస్తగతం చేసుకోవాలన్నారాయన. ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడలేని పుత్సాహం కనపడుతూంది. ఎన్నికలు జరిగే 7 రాష్ట్రాల్లో అధికారం మనం హస్తగతం చేసుకోవాలి. బహుజనులు ఎవరి ప్రక్కన వుంటే వారిదే అధికారమని చాటాలి. ఒక క్రమపద్ధతి, స్వంత విధానంలో బహుజనుల సమస్యల పరిష్కారానికి పార్టీ ముందుకు వస్తుందని. దాన్ని ఆదరిస్తే వారి సమస్యలు తప్పక తీరుస్తామని కాన్షీరాం హామీ ఇచ్చారు. దేశం అభివృద్ధిని ఏ పార్టీ కూడా కోరుకోవడం లేదు. సామాజిక పరివర్తన, ఆర్థిక విమోచనను బిఎస్‌పి మాత్రమే కోరుతున్నట్లు చెప్పారు. కొంత మంది ముస్లిం యువకుల కోరికపై ఆయన ఉర్దూలో కూడా మాట్లాడారు. తమ పార్టీ ఉత్తర ప్రదేశ్‌లో ముస్లింలకు మాన, ప్రాణ, ధనరక్షణ కల్పించిందన్నారు. దేశంలో మెజారిటీ శాతం ముస్లింలున్నారు. వారు కూడా మిగతా వారితో కలిసి అధికారం పంచుకోవాలని కాన్షీరాం విజ్ఞప్తి చేశారు.

కాన్షీరాం ప్రసంగాన్ని దళిత నాయకుడు బొజ్జాతారకం అనువదించారు. వేదికపై ఎమ్మెల్యే అమానుల్లాఖాన్, రిటైర్డ్ కలెక్టర్ అబ్బన్న, మాజీ ఎమ్మెల్యే జోగి మస్తానయ్య, పెంచు రామయ్య తదితరులు ఆసీనులయ్యారు.


నిప్పో స్పెషల్




నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరిక్రొత్తగా 'టాప్‌సీల్' తో నాణ్యతకి సంబంధించిన ISI చిహ్నంతో వస్తుంది. టాప్‌సీల్ వున్న మొట్టమొదటి పేపర్ క్లాట్ బాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధి చెందిన మట్సుషిట ఎలక్ట్రిక్ - జపాన్ వారి (నేషనల్ పానసోనిక్ ఎలక్ట్రిక్స్ ప్రొడక్ట్స్ తయారీదారులు) సాంకేతిక విధానంతో తయారు చేయబడి, అత్యుత్తమంగా పనిచేస్తుంది, దీర్ఘకాలం మన్నుతుంది.

నిప్పో

ప్రపంచ ప్రసిద్ధి చెందిన జపాన్‌లోని మట్సుషిటా ఎలక్ట్రిక్ వారి సాంకేతిక విధానంతో తయారు చేయబడినవి.

# నీలి విప్లవంలో నూతన భాగస్వామి

## శ్రీ కనకదుర్గ ఆక్వాఫీడ్స్ & ఏక్సెసరీస్

15/168, బృందావనం, నెల్లూరు. **Ph : 28258, 25863.**

**BINTANG BRAND**
**CP SHRIMP FEED**
**PRODUCED BY**
C.P.GROUP, THAILAND.

బింటాంగ్ రొయ్యలమేత
(సి.పి.గ్రూప్, థాయ్‌లాండ్)
నెల్లూరుజిల్లా
అధీకృత డిస్ట్రిబ్యూటర్లు మరియు

**నాన్ రేంగ్ ఏరియేటర్స్ డిస్ట్రిబ్యూటర్స్**

రొయ్యలసాగుకు కావలసిన అధునాతన సాంకేతిక పరికరాలను విక్రయించడ మేకాక, సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతుసోదరులకు ఉచితముగా అందించడమే మా లక్ష్యం.

25-4-94న జరిగిన శుభప్రారంభోత్సవమునకు విచ్చేసిన
ముఖ్య అతిథులు

## శ్రీ మాగుంట సుధాకర్‌రెడ్డిగారికి

(బాలాజీ గ్రూప్ అధినేత)

## శ్రీ పి.వి.ప్రసన్నరెడ్డిగారికి

(బాలాజీ గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్)

## శ్రీ బి.వెంకటరామిరెడ్డిగారికి

(మేనేజింగ్ డైరెక్టర్, శరత్ సీఫుడ్స్ నెల్లూరు)

మరియు రైతు సోదరులకు శ్రేయోభిలాషులకు, మిత్రులకు

**ఇవే మా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు.**



Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. OFFSET Printing at Nayagara Paper Products (India) Ltd.,